www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

శనివారం, 11 మే 2024 పేజీలు : 4

## పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

- 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి
- ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
  సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి : వికాస్ రాజ్
- లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




వివరాలు 2లో

## ప్రథమ చికిత్స చేయువారు నిబంధనలు పాటించాలి



- గ్రామాల్లో పరిమితికి మించి వైద్యం చేయకూడదు
- ప్రథమ చికిత్స కేంద్రాల్లో నిబంధనలు పాటించాలి
- ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్

మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ ఏం పి / పి ఏం పి పరిమితికి మించిన వైద్యం చేస్తున్నారని దానివల్ల ప్రజలు వివిధ రకాల అనారోగ్యం పాలవుతున్నారని, కొన్ని చోట్ల పరిస్థితులు విషమించి ప్రాణాలు కోల్పోయినట్లుగా ఆరోపణలు వస్తున్నందువలన గ్రామాల్లో పరిమితికి మించి వైద్యం చేయకూడదని ప్రభుత్వాధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఇంచార్జీ ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ ఏం పి / పి ఏం పి లు / ల్యాబ్ , ఎక్స్ రే , పార్మసి మిగతా 2 లో..

### సింగరేణి కార్మికుడి డ్రెస్సులో టోపి...

## పారపట్టిన రఘురాంరెడ్డి

**హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్ధించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి రఘురాం రెడ్డి**



**కొత్తగూడెంలోని కోల్ బెల్ట్ ఏరియాలో** ప్రచారంలో దూసుకెళ్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం సింగరేణి ఏరియలలో వినూత్న ప్రచారం చేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. సింగరేణి కార్మికుడి డ్రెస్ లో టోపి ధరించి పార పట్టి కార్మికులను ఓటు అభ్యర్శించారు. కొత్తగూడెం ఏరియాలోని హెడ్ ఆఫీస్ , వర్క్ షాప్, మరియు జి.ఎం ఆఫీస్ నందు ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మిత్రపక్షాలు బలపరుస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి వర్క్ షాప్ నందు ఉద్యోగుల పని స్థలాలకు వెళ్లి ఉద్యోగులతో మిషనరీ మరియు పంపులు, ఎలక్ట్రికల్ మోటర్కు సంబంధించిన వివరాలు ఉద్యోగులతో వివరంగా మాట్లాడడి తెలుసుకున్నారు.

భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ అక్షరం న్యూస్

2లో..



## భద్రాద్రిలో నకిలీ హిజ్రా చోరీ

**నమ్మించి 1,50,000 నగదుతో పాటు బంగారం అపహరణ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ : పట్టణంలోని శిల్పి నగర్ కాలనీలో నకిలీ హిజ్రా చోరీ చేసి చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.... హేమ (అలియాస్ /తరుణ్) హిజ్రా అంటూ... రెండు నెలల క్రితం భద్రాచలం రావడం జరిగింది. అనంతరం పట్టణంలో ఉంటున్న హిజ్రాలను కలిసి తాను హిజ్రా నీ అంటూ నమ్మ పలికిచ్చింది. హిజ్రా నే అనుకొని హేమ తో సన్నిహితంగా ఉండడం మొదలుపెట్టారు. అక్కడితో ఆగకుండా వారు ఉంటున్న ఇంటి పక్కనే ఆమెకు ఇల్లు అద్దెకు ఇప్పించడం జరిగింది. అందరినీ నమ్మించిన హేమ శుక్రవారం తెల్లవారుజామున అందరూ నిద్రపోతున్న సమయంలో లక్ష యాభై (1,50,000) వేల నగదుతో పాటు బంగారం చోరీ చేసి పరారైనట్లు బాధిత హిజ్రా సన తెలిపారు. ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## వైద్య వృత్తిలో ఎదిగి సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2లో..

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.10/ అక్షరం న్యూస్:** లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియజేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎం.సి.ఎం.సి. కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా




వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీ లలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.

**ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు**

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సెక్టార్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు మధు , దామోదర్ రావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరింటెండెంట్ ధారా ప్రసాద్ , సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స చేయువారు నిబంధనలు పాటించాలి



(మొదటి పేజీ తరువాయి)

నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

అనంతరం డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతా, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయాల్లో నిత్యం అందుబాటులో ఉంటు ప్రథమ చికిత్స అందిస్తున్న వారిని అభినందించారు, కానీ కొందరు పరిమితికి మించిన వైద్యం అందించడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పరిమితికి మించిన వైద్యం అందించకూడదని, అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఏవరు ఆడుకోకుడదని అన్నారు.

చికిత్స కేంద్రం బోర్డుపై, ప్రథమ చికిత్స కేంద్రం లేదా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని రాయలన్నారు, పేరుకు ముందు డాక్టర్ అని రాయకూడదని అన్నారు.

స్వయంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుట, ఇంజక్షన్ లు వేయుట, మందుల చిట్టీలు ఇచ్చుట , సెలైన్ బాటిల్స్ ఏక్కించుట, ఇన్ పేషెంట్ బెడ్ నిర్వహించుట వంటివి చేయకూడదని అన్నారు .

రోగులకు ఇన్ పేషెంట్ వైద్యం, ల్యాబ్ (రక్త మూత్ర పరీక్షల) నిర్వాహణ చేయకూడదని సూచించారు . రోగులకు హై డోస్ అంటిబయేటిక్స్ , స్టీరాయిడ్స్, నొప్పికి సంబంధించిన మందులు వాడటం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. రక్త, మూత్ర పరీక్షలు , లింగ నిర్ధారణ , అబార్షన్లు చేయుట, కాన్పులు నిర్వహించుట వంటివి చేయకూడదని అన్నారు .రోగులను ప్రలోభపరిచి అనవసరంగా కార్పోరేట్ ఆసుపత్రులకు సిఫార్స్ చేయకుడదన్నారు . గర్భిణి స్త్రీలకు సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని సూచించారు . అందరు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య అధికారుల అకస్మి తనిఖీల సమయంలో పరిమితులు ఉల్లంఘించిన వారిపై క్లినికల్ ఏస్టబ్లీష్మెంట్ రిజిస్ట్రేషన్ అండ్ రేగ్యూలేషన్ యాక్ట్ 2012/11 ప్రకారం చట్టపరమైన చర్య తీసుకుంటారని సూచించారు . కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడి డ్రెస్సులో టోపి... పారపట్టిన రఘురాంరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



అలాగే అప్రెంటిస్ చేస్తున్న యువత తో మాట్లాడుతూ రాబోయే రోజులలో అందరికీ ఉద్యోగాలు వచ్చేటట్లు చేస్తామని కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేయాలని ఓటు అభ్యర్థించారు. ఎస్.అండ్.పి.సి, ఆర్.సి.హెచ్.పి, మరియు జీ.కే ఓసి స్టోర్స్ నందు ఐఎన్టియుసి నాయకులు కాంగ్రెస్ నాయకులు, ఉద్యోగులను కలుసుకొని కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ప్రతి ఒక్క ఉద్యోగి ని కలుసుకొని ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, డా: శంకర్ నాయక్, కోనేరు సత్యనారాయణ( చిన్ని), కాలువ నాగభూషణం, గుత్తుల సత్యనారాయణ, బుట్టిక రాజేశ్వరరావు, టీజేఎస్ నాయకులు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె. గౌస్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, మోహన్ రెడ్డి, శనగరపు కుమార్, నటరాజ్, సిహెచ్ సాగర్, కోటేశ్వరరావు, నాయకులు కత్తెర్ల రాములు, కార్యదర్శి మధు కృష్ణ, సాంబమూర్తి, ఐఎన్టియుసి నాయకులు మేంగని అశోక్, ఐమంత్స్, పోశం శ్రీనివాస్, లక్ష్మణరావు, రమేష్ బాబు, హనూక్ రాజ్, త్రిపాటి, సుద్దాల నర్సింగ%శీ%, వెంకటస్వామి, నాగుల శంకర్, నాగేశ్వరరావు, కృష్ణారావు, గొగ్గల శ్రీనివాసరావు, రాజ్ మహమ్మద్, క్రాంతి కుమార్, నరేష్, లాల్ అహ్మద్, సెంట్రల్ కమిటీ మెంబెర్స్, బ్రాంచ్ కమిటీ మెంబెర్స్, పిట్ కమిటీ, ట్రెస్రరర్, సేఫ్టీ కమిటీ మెంబెర్స్, మైన్స్ కమిటీ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,డీఎల్ ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తిలో ఎదిగి సేవా దృక్పథంతో పని చేయాలి



**పెద్దపల్లి, ప్రతినిధి / అక్షరం న్యూస్:** సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులంతా వైద్య వృత్తిలో గొప్ప స్థానానికి ఎదిగి సేవా దృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం లోని సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కళాశాలకు కొత్తగా వచ్చిన జూనియర్లకు సీనియర్ విద్యార్థులు సరైన గైడెన్స్ అందించాలని, కళాశాలలోని నియమ, నిబంధనలు, హాస్టల్ మొదలగు అన్ని అంశాలలో పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రణాళికాబద్ధంగా వైద్య విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకోవాలని, సేవా భావంతో వైద్యులు కావాలని ఆకాంక్షిస్తున్నానని, వైద్య విద్యను ఎంచుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఎటువంటి వైద్యులుగా మనం పేరు సంపాదించుకోవాలనే అంశంపై ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్య విద్య ముగిసిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో కొంత సమయం వైద్యులుగా ప్రాక్టీస్ చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా వైద్యుల అవసరం ఉంటుందని , అక్కడ కొంత సమయం డాక్టర్ గా ప్రాక్టీస్ చేస్తే మంచి అనుభవం, గొప్ప సంతృప్తి వస్తుందని ఆయన పేర్కొన్నారు. డబ్బులు సంపాదించడం వైద్యుని ప్రథమ లక్ష్యం కావద్దని, మనిషి ప్రాణాలు కాపాడటం, సకాలంలో వైద్య సేవలు అందించడమే ప్రథమ లక్ష్యం కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, కళాశాల అధ్యాపకులు, సంబంధిత అధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

**-బిఆర్ఎస్ యువ నాయకులు, జక్కే విష్ణువర్ధన్ గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా మే 10 అక్షరం న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు జక్కే విష్ణువర్ధన్ గౌడ్ అన్నారు. శు క్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ధీమా వ్యక్తం చేశారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని ప్రజలు గుర్తించారని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కెసిఆర్ పాలన ఏరకంగా ఉందో, రేవంత్ రెడ్డి పాలన ఏ రకంగా ఉందో ప్రజలు గుర్తించి ఓటేయాలని అన్నారు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబితేనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఇక్కడి సమస్యలు తెలుసునని కార్మిక నాయకునిగా, సామాన్యుడిగా ఎంతో పేరున్న ఆయనను గెలిపించుకుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని తెలియజేశారు.

## విజయవంతంగా రక్తదాన శిబిరం





**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి /మే10 (అక్షరం న్యూస్):** తెల్కపల్లి మండల పరిధిలోని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం . ఆలేరు గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గ్రామ యువత సహకారంతో శుక్రవారం స్వచ్ఛంధ రక్తదాన శిబిరం, వృద్దులకు రెడ్ క్రాస్ సంచార వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా యూత్ కన్వీనర్ కుమార్ మాట్లాడుతూ. వేసవి కాలం లో రక్తం కొరత ఉంటుందని గ్రహించి రక్త దానం చేయుటకు యువత ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కె. సుధాకర్ లాల్ , సెక్రెటరీ రమేష్ రెడ్డి పిలుపు మేరకు ఆలేరు గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ రక్త దానం శిబిరంలో 42 మంది యువకులు రక్తదానం చేయడం జరిగిందని, ఈ శిబిరం నిర్వహణలో ఏ.ఎన్.ఎమ్. నీరంజనమ్మ సహకారం ఎంతో ఉందన్నారు. రక్తదాన శిబిరం తో పాటు గ్రామంలోని వృద్దులకు రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని. ఈ వైద్య శిబిరంలో 58 మంది వృద్దులకు బిపి. షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు.టానిక్ లు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కృష్ణా రావు, ఏ.ఎన్.ఎమ్. నిరంజనమ్మ, గ్రామ యువత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే10/అక్షరం న్యూస్:** మండల పరిధిలో తుపత్రాల గ్రామంలో కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంటరీ అభ్యర్థి మల్లు రవి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు. ప్రచారంలో భాగంగా ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో మరింతగా మన ముందుకు సాగించాలంటే అలాగే దేశంలో నిరుపేదలు ఎదగాలంటే ఆర్థికంగా సామాజికంగా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని అన్ని రంగాల్లో మన్ ముందుకు సాగించేలా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి వేయిం చి గెలిపించగలరని విన్నవించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాండురంగ,శంకర్ గౌడ్, వెంకటరమణ గౌడ్,వడ్డే మల్లయ్య,కుమ్మరి సంటెన్న,శంకర్ తదితరులు పాల్గొని ప్రచారం చేశారు.

# రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నోసార్లు అవమానించింది



**- నాగపూర్ ముంబై ఎన్నికల్లో అంబేద్కరును ఓడించింది..**

**-ఎస్సి,బిసి రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టింది..**

**-వారసత్వ రాజకీయాలతో దేశ సమగ్రతకు ప్రమాదం..**

**-కాంగ్రెస్ విషప్రచారంపై దుగ్యాల ప్రదీప్ మండిపాటు..**

**- పెద్దపల్లిలో గోమాసె శ్రీనివాసును గెలిపించాలని పిలుపు**

**పెద్దపల్లి టౌన్ మే10 అక్షరం న్యూస్:** సచార్ కమిటీ రంగనాథ్ మిశ్రా కమీషన్ సిఫార్సులను అమలు చేసి ముస్లింలకు గంపగుత్తగా రిజర్వేషన్లు ఆపాదించి దళిత బిసిలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్వజమెత్తారు పెద్దపల్లిలోని నందన గార్డెనులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తామని అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు పదేళ్ళ మోదీ ప్రభుత్వంలో అవినీతి మరకలేదని విమర్శించడానికి ఒక్క అంశం లేకపోవడంతో రిజర్వేషన్ల తొలగింపును తెరమీదకు తీసుకువచ్చి విషప్రచారం చేయడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్వయంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు అంబేద్కరును రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు అవమానించిందని అలాంటి పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు నాగపూర్ ముంబై ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి దారుణంగా కించపరిచిందని దుయ్యబట్టారు ఎస్సి ఎస్టీ ఓబిసి విషయంలో అంబేద్కరును అప్పటి ప్రధాని నెహ్రు తీవ్రంగా విభేదించారని తెలిపారు 2005లో ముస్లింలకు బిసి ఈ కేటగిరి కింద 4శాతం మతపరమైన రిజర్వేషన్లు తీసుకువచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు బిసి కోటాలో పదవుల్లో ముస్లింలు మతపరమైన రిజర్వేషన్లతో ఎస్సి బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్న ప్రదీప్ కుమార్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో 50సీట్లకు గానూ 31మంది ముస్లింలు కార్పోరేటర్లుగా పదవులు అనుభవిస్తున్నారని ఆక్షేపించారు దీనికి కారణం కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు ఎస్సి ఎస్టి ముస్లిం సామాజికవర్గాలకు చెందిన వారిని బిజెపి ఉన్నత పదవుల్లో నియమిస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతొందని విమర్శించారు ఇందిరాగాంది హయాములో ఎమర్జెన్సీ విధించి దేశప్రజలను జైళ్ళలో వేసి రాజ్యాంగానికి తీరని అపకీర్తిని మూటగట్టిందని తెలిపారు వారసత్వ రాజకీయాలను బొందపెట్టాలి వారసత్వ రాజకీయాలతో దేశ సమగ్రతకు ప్రమాదమని పేర్కొన్న ప్రదీప్ కుమార్ పెద్దపల్లిలో సైతం వివేక్ వెంకటస్వామి కుటుంబానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు తెలంగాణాలో ప్రస్తుతం బిజెపి హవా కొనసాగుతోందని పెద్దపల్లిలో గోమాసె శ్రీనివాసును గెలిపించి మోదీ ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేస్తామని మరోసారి స్పష్టం చేశారు ఈ సమావేశంలో నాయకులు శిలారపు పర్వతాలు గంగిపల్లి స్వామి దాడి సంతోష్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ ఎర్రోళ్ళ శ్రీకాంత్ ఈదునూరి శంకర్ కుక్క వంశీ బొడ్డుపల్లి సంపత్ సతీష్ నక్క శ్రీనివాస్ పోల్సాని సంపత్ రావు రాజేందర్ సోడాబాబు ఒల్లె తిరుపతి పిట్ట వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలతో మమేకమై ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 10 అక్షరం న్యూస్:** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని మల్లయ్య కుంట చెరువు ఆవరణలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు లుసుకున్నారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టిందన్నారు. వాళ్లు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం గ్రామాలలోని ప్రజలు వేరే ప్రాంతాలకు వలసలు పోకుండా అనే ఉద్దేశంతో ఈ 100 రోజుల పనిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు 20 రూపాయలు 30 రూపాయలు బ్యాంకు ఖాతాలో పడితే ఈ రోజుల్లో ఉపాధి కూలి పనుల్లో తవ్వితే 200 లేదా 210 రూపాయలు జంగల్ కటింగ్ అయితే 100 లేదా 130 రూపాయలు పడుతున్నాయని అన్నారు. రేపు అందరూ కూడా వలసలు పోకుండా ఉండాలంటే మళ్లీ 100 రోజుల పని పూర్తిగా నడవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే 100 రోజుల ఉపాధితో పాటు ప్రతి ఒక్కరికి 400 రూపాయలు పెంచి కూలీలు వేతనం ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని కేంద్రంలో అదికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు మహిళలకు నిరుద్యోగ యువతీ యువకులకు అందరికీ న్యాయం జరుగుతది అని ఉద్దేశంతోనే చెప్తూ మొన్న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ఈ మండల కేంద్రంలో అత్యధిక ఓట్లు వేసి ఎమ్మెల్యే గా విజయ రామారావును గెలిపించడం జరిగిందని మరియు మండల అభివృద్ధికి కృషి చేస్తానని పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీలు పొట్టల మొండయ్య, బంగారు, రమేష్ లావణ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు సబ్బని రాజమల్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గీసరాజు, జిల్లా నాయకులు ఆషాడ సురేష్, గ్రామ యూత్ అధ్యక్షులు రణవేన క్రాంతి, నాయకులు ఎనగంటి రవి మెట్టు శ్రీశైలం నర్సయ్య గౌడ్, మద్దుల శ్రీనివాస్, మద్దుల నరేష్, మోటం రాజశేఖర్ ,సారయ్య, అంకుష్ స్వామి, బందెల శ్రీనివాస్, కార్యకర్తలు అలాగే ఉపాధి హామీ కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

# జీవితంలో చేసే మంచి పనులే చివరి వరకు మనకు తోడుగా ఉంటాయి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- సాటి ఉద్యోగి కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం 15 లక్షల 73 వేలు విరాళం**
**- మానవత్వంను చాటిన ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసలు**
**- సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేల విరాళం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -10 అక్షరం న్యూస్:** జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని , ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుపత్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఉద్యోగులంతా ఒకే కుటుంబానికి చెందిన వారమని, ఒక ఉద్యోగికి వచ్చిన సమస్య మిగతా ఉద్యోగులను కదిలిస్తుందని పెద్దపల్లి ఉద్యోగులు నిరూపించారని, మానవతా దృక్పథంతో సహ ఉద్యోగి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం ధారాళంగా విరాళాలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మనం సంపాదించిన ఆస్తి, డబ్బు, హోదా చివరికి మనతో ఉండవని, జీవితంలో చేసే మంచి పనులు మాత్రమే చివరి వరకు మనతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులు తమ కుటుంబంతో తగినంత సమయం గడపాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం లేదా యోగా చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిస్థితులలో ఉద్యోగులంతా తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులకు త్వరలో ఆర్థిక నిపుణుల ద్వారా నిధుల నిర్వహణ పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజగోపాల్ అనే ఉద్యోగికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు మనమంతా మన వంతు కృషి చేసి వారికి అండగా నిలిచామని, భగవంతుడు ఆశీస్సులతో వారి కుమారుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటాడని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి మరో 10 మందికి సహాయం అందజేస్తాడని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ప్రతి ఉద్యోగి ఆశీస్సులు, బలమైన కాంక్షతో రాజ్ గోపాల్ కుమారుడి ఆరోగ్యం బాగు పడాలని విరాళాలు అందించారని, మన కోరిక, ఆశీస్సులతో ఆ బాబు ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం అజెండాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బోంకూరి శంకర్ లు మాట్లాడుతూ,లి మన సహచర ఉద్యోగి కుమారుని ఆరోగ్యం దెబ్బతిందని, మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ గారి పిలుపుమేరకు ఉద్యోగులంతా ధారాళంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని అన్నారు.



జిల్లాలోని టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యోగులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బలపరిచిన డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**- ఇండియా కూటమి ని గెలిపించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నర్సింహ**

**నాగర్ కర్నూల్ మే 10(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలో వీధుల గుండా. ఇంటింటికి. షాపు షాప్ .కు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి ఓటు వేసి నాగర్ కర్నూల్ ఎం పి గా గెలిపించాలని కోరారు.




భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జిల్లా లో రైల్వే లైన్ తోపాటు కొల్లాపూర్. నాగర్ కర్నూలు. అచ్చంపేట. వనపర్తి. గద్వాల్ .అలంపూర్ .కల్వకుర్తి. ప్రాంతంలో అభివృద్ధి.పార్లమెంటు నియోజక వర్గ వ్యాప్తంగా సిమెంటు,కాగిత పరిశ్రమలను నెలకొల్పే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇండియా కూటమి.అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల లకు విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐదు గ్యారంటీ లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గ్యారెంటీల ను మొత్తం 11 గ్యారెంటీల ను అమలు చేస్తు ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మన హక్కులను కూడా కాపాడుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మారేడు శివశంకర్, నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కపిలవాయి గోపీ చారి ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసులు శివకృష్ణ, నరేష్, నితిన్, బాల పేరు, మహిళ సభ్యురాలు కర్నే మల్లమ్మ, హుసేన్, వెంకటయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## కొండ్ర రాజమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొని నివాళులు అర్పించిన రామగిరి పాత్రికేయులు రామగిరి



**(పెద్దపెల్లి జిల్లా) మే 10 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఒగ్గుకథ కళాకారుడు కొండ్ర వెంకన్న, సీనియర్ పాత్రికేయులు కొండ్ర సుకుమార్ వాళ్ల తల్లి కొండ రాజమ్మ ప్రథమ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రామగిరి పాత్రికేయులు. ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి, కాపర్తి వెంకటేష్, చింతం కిరణ్ కుమార్, జ్యోతుల ప్రవీణ్, చిలుక సురేష్, పోలు మధు, సూత్రం శ్రీధర్,మారగొని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 10 అక్షరం న్యూస్:** రామగిరి మండలం ఆర్జి 3 ఏరియా ఓసీపీ 2 సంబంధించిన ఏజెన్సీ కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం శుక్రవారం 42 మంది కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేశారు వర్క్స్ . సి గ్రూప్ కు సంబంధించిన వర్క్ (అన్ స్కిల్డ్) 28 మంది కాంట్రాక్టు కార్మికులు మరియు టెక్నీషియన్స్ సంబంధించిన వర్క్ పిట్టర్స్ ఎలక్ట్రిషన్స్ (స్కిల్డ్) 14 మంది కాంట్రాక్టు కార్మికులకు షర్టు (చొక్కా). షూస్. హెల్మెట్ (టోపీ). చేతి గ్లౌజెస్. మాస్కులు. రేడియం జాకెట్. హాస్పటల్ బుక్స్. ఇట్టి కాంట్రాక్టు కార్మికుల అందరికీ ఓసిపి 2 మైన్స్ వద్ద అందివ్వడం జరిగినది.

## మృతురాలి కుటుంబానికి శ్రీ సీతారామా సేవా సమితి నిత్యావసర సరుకులు పంపిణీ

**- 50 కిలోల బియ్యం అందజేత**




**జ్యోతి నగర్ మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టీపీసీలోని ఇందిరమ్మ కాలనీలోని చెందిన గోనెల రాజు అనే ఆటోడ్రైవర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, దశదిన కర్మ చేయడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడం తల్లడిల్లుతుండగా, విషయం తెలుసుకున్న శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు శుక్రవారం 50 కిలోల బియ్యంలోపాటు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్ గోనెల రాజు కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆటో నడిస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి. ఆర్థిక కష్టాల్లో ఉన్న రాజును, ఇటీవల ఆయన తల్లి మృతి చెందడంతో మరింత కృంగి పోయాడు. తల్లికి దశదిన కర్మ కూడా చేయలేని దయనీయ పరిస్థితిలో తల్లడిల్లుతున్న రాజును ఆదుకోవడానికి, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మేడిపల్లి మల్లేష్ సూచన మేరకు శ్రీరామోజు చంద్రమౌళి, కంది సుజాత, బిల్లా శ్రీదేవి, భాగ్యలక్ష్మితోపాటు శ్రీరామా సేవా సమితి సభ్యుల సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, మందల రమాదేవి, సరితలక్ష్మి, లత, పి.చంద్రకళ, మడిపల్లి మల్లేష్, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ముందుకు వచ్చిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.